క్లుప్తంగా...

సీఎంఆర్ఎఫ్ పేదలకు వరం


చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే కౌసర్

గోల్కొండ: సీఎంఆర్ఎఫ్ పేదలకు వరమని ఎమ్మెల్యే కౌసర్ మొహియుద్దీన్ అన్నారు. శుక్రవారం ఆయన టోలిచౌకి మేరాజ్ కాలనీలోని తన కార్యాలయంలో పలువురు లబ్ధిదారులకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను మంజూరు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కల్యాణలక్ష్మి, షాదీముబారక్, సీఎంఆర్ఎఫ్ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

అయ్యప్ప పడిపూజ


పూజల్లో పాల్గొన్న భక్తులు

గౌలిపురా: శ్రీరాంనగర్ కాలనీలోని అయ్యప్ప స్వామి ఆలయంలో శుక్రవారం అయ్యప్ప స్వామి జన్మదినం సందర్భంగా ఆలయంలో అయ్యప్ప స్వామి పడిపూజ, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం అభిషేకం తదితర పూజా కార్యక్రమాలను నిర్వహించారు. శరణ్ కీర్తన టీమ్ సభ్యుల ఆధ్వర్యంలో భజన కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

రక్తదానం.. ప్రాణదానం


ధ్రువపత్రాలు అందజేస్తున్న వెంకటేష్

గోల్కొండ: రక్తదానం ప్రాణదానంతో సమానమని బండారి వెంకటేష్ అన్నారు. అంబేడ్కర్ జయంతి సందర్భంగా కార్వాన్‌లో రక్తదానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన రక్తదానం చేసిన వారికి ప్రశంసాపత్రాలు అందజేశారు. అంబేడ్కర్ యూత్ అసోసియేషన్ వద్ద జరిగిన కార్యక్రమంలో వివిధ పార్టీలకు చెందిన నాయకులు పాల్గొన్నారు.

పాలస్తీనాపై ఇజ్రాయెల్ దాడులను ఆపాలి


మాట్లాడుతున్న ఇరాన్ కాన్సుల్ జనరల్ మెహెదీ షాహరోఖి

గోల్కొండ: పాలస్తీనా భూభాగాలపై ఇజ్రాయెల్ దాడులను ప్రతి ఒక్కరూ ఖండించాలని ఇరాన్ కాన్సుల్ జనరల్ మెహెదీ షాహరోఖి అన్నారు. ఇంటర్నేషనల్ ఉర్స్ ఏ సందర్భంగా శుక్రవారం ఆయన గోల్కొండ అక్బరీ మసీదులో జరిగిన కార్యక్రమంలో ముఖ్య వక్తగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అక్సా మసీదు ముమ్మాటికీ ముస్లిందేనని, అక్సా మసీదుపై ఇజ్రాయెల్ అకారణంగా దాడులు చేస్తుందన్నారు. గాజాపటిలో పాలస్తీనా జనావాసాలపై ఇజ్రాయెల్ బాంబుల దాడి చేస్తూ అభంశుభం ఎరుగని చిన్నారులను టార్గెట్ చేసుకుని ఈ దాడులు చేస్తుందని ఆయన ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా ఖీరత్ కమిటీ అధ్యక్షుడు, మదర్సా రహమత్ ఉల్ ఉలూమ్ ఫౌండర్ కమ్ సెక్రటరీ మౌలానా ఖారీ మతీన్ అలీషా ఖాద్రి, మౌలానా సయ్యద్ రఫత్ ఉలీ నక్షబంధి ఉన్నారు.

యువకుడి అదృశ్యం


అనికేత్ (ఫైల్)

గౌలిపురా: యువకుడు అదృశ్యమైన ఘటన మొఘల్‌పురా పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఎస్సై సందీప్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. లాల్‌దర్వాజా నాగులచింత ప్రాంతానికి చెందిన జై కిషన్ కుమారుడు అనికేత్ (21) ఇంటర్మీడియట్ వరకు చదువుకొని ఆరు నెలలుగా ప్రైవేటు ఉద్యోగం చేస్తున్నాడు. శుక్రవారం తెల్లవారుజామున 2.30 గంటలకు అనికేత్ ఇంట్లో చెప్పకుండా బయటికి వెళ్లి తిరిగి రాలేదు. దీంతో ఆందోళన చెందిన కుటుంబ సభ్యులు స్థానిక ప్రాంతాలు, స్నేహితులు, బంధువుల వద్ద వాకబు చేయగా ఎలాంటి ఫలితం లేకుండా పోయింది. దీంతో తన కుమారుడు కనిపించడం లేదని జై కిషన్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీనిపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

అంబేడ్కర్ జీవితం.. స్ఫూర్తిదాయకం

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్. అంబేడ్కర్ జయంతిని శుక్రవారం వాడవాడలా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజకీయ నాయకులు, అధికారులు, ప్రజలు అంబేడ్కర్ చిత్రపటాలకు, విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంబేడ్కర్ బాటలో నేటి యువత నడవాలని పలువురు వక్తలు సూచించారు. పలు ప్రాంతాల్లో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.

– అబిడ్స్, చార్మినార్, మెహిదీపట్నం జోన్ల బృందం


ట్యాంక్‌బండ్ వద్ద అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎస్‌బీఐ సీజీఎం అమిత్ జింగ్రాన్, జీఎం మంజు శర్మ, దెబాశిష్ మిత్రా,డీజీఎం జితేంద్ర శర్మ


నివాళులర్పించిన బీఆర్ఎస్ ఎంపీ బీబీ పాటిల్, ఆల పురుషోత్తమ్‌రావు


జాంబాగ్ ఎంజే మార్కెట్ చౌరస్తాలో.. ఎమ్మెల్యే రాజాసింగ్, కార్పొరేటర్ రాకేష్ జైస్వాల్


వేడుకల్లో గోషామహల్ బీజేపీ అధ్యక్షుడు నట్రాజ్ నామ్‌దారి, కార్పొరేటర్ లాల్‌సింగ్


యునానీ ఆస్పత్రిలో.. ప్రిన్సిపాల్ డా.షహజాద్ సుల్తానా, సూపరింటెండెంట్ డా. కవిత


హుస్సేనీఆలం పీఎస్‌లో.. ఇన్‌స్పెక్టర్ నరేశ్ కుమార్


చార్మినార్ వద్ద.. బీఆర్ఎస్ నాయకులు మహ్మద్ సలావుద్దీన్ లోధీ, పుప్పాల రాధాకృష్ణ


నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకుడు మెట్టు వెంకటేష్, బీజేపీ మహేష్ తివారి


నెహ్రూ జూలాజికల్ పార్కులో.. జూ క్యూరేటర్ ప్రశాంత్ బాజీరావు పాటిల్, ఉద్యోగులు


దబీర్‌పురాలో ఎమ్మార్పీఎస్ నాయకుడు నక్కా రాజేశ్ ఆధ్వర్యంలో..


దబీర్‌పురాలో.. బైక్ ర్యాలీలో పాల్గొన్న నాయకులు


గౌలిపురాలో.. తెలంగాణ ఎస్సీ, ఎస్టీ ఐక్య వేదిక వ్యవస్థాపకులు బుంగ శివ కుమార్ తదితరులు


మంగళ్‌ముఖి హనుమాన్ ఆలయం వద్ద.. బీజేపీ నాయకులు ఆలె జితేంద్ర, మహేశ్, సుమన్‌కుమార్


పూలమాలలు వేస్తున్న రాష్ట్ర కాంగ్రెస్ కార్యదర్శి నిర్మల్‌కుమార్ యాదవ్


వేడుకల్లో గోషామహల్ నియోజకవర్గం బీఆర్ఎస్ ఇన్‌చార్జ్ నందకిశోర్ వ్యాస్ బిలాల్


హైదరాబాద్ జిల్లా టీఎన్జీఓస్ అధ్యక్షుడు డాక్టర్ ఎస్.ఎం.ముజీబ్ హుస్సేని ఆధ్వర్యంలో..


ట్యాంక్‌బండ్ వద్ద.. నగర ఎస్పీ క్రాంతికుమార్ తదితరులు


నివాళులర్పించిన గోషామహల్ బీఆర్ఎస్ నాయకుడు ఆనంద్‌కుమార్‌గౌడ్


రక్తదానం చేస్తున్న బీఆర్ఎస్ నాయకుడు ఆశీష్‌కుమార్‌యాదవ్


జుమ్మేరాత్ బజార్ వద్ద అన్నదానం నిర్వహిస్తున్న దృశ్యం


ఉప్పుగూడలో.. కార్పొరేటర్ ఫహద్, మజ్లిస్ నాయకులు శ్రీహరి, నాగరాజు


జియాగూడలో .. రాజేందర్ ప్రసాద్ జైస్వాల్, సత్యనారాయణ, బాబు


ఇమాంపురాలో.. దర్శన్, మిత్రకృష్ణ, రాకూర్ జీవన్‌సింగ్


దుర్గానగర్‌లో నోటుపుస్తకాలు అందజేసిన అధ్యక్షుడు నర్సింహ, చంద్రమోహన్, చెన్నయ్య


నివాళులర్పిస్తున్న తెలుగు వర్సిటీలో ఉపాధ్యక్షుడు తంగెడ కిషన్‌రావు



హైదరాబాద్ కలెక్టరేట్‌లో.. డీఆర్ఓ సూర్యలత తదితరులు


గౌలిగూడలో.. బజరంగ్‌సేనా నాయకుడు ఎన్.ఆర్.లక్ష్మణ్ తదితరులు


ఉస్మానియా ఆస్పత్రిలో.. డాక్టర్ నాగేందర్ తదితరులు

గోల్కొండ ఏరియా ఆస్పత్రిలో.. డాక్టర్ మజహర్ ఉల్లా తదితరులు

కార్వాన్‌లో.. బీఆర్ఎస్ కార్వాన్ ఇన్‌చార్జి జీవన్‌సింగ్ తదితరులు

గుడిమల్కాపూర్‌లో నివాళులర్పిస్తున్న దేవరశ్రీనివాస్ తదితరులు

దీ-క్లాస్ క్వార్టర్స్‌లో .. జై భీమ్ సేవా సమితి నేతలు మనోహర్, శ్రీనివాస్


నివాళులర్పిస్తున్న బీజేపీ కార్వాన్ ఇన్‌చార్జి అమర్‌సింగ్ తదితరులు

విజయనగర్ కాలనీ మహిళా మండలి వద్ద.. స్వరూపరాణి తదితరులు

చాంద్రాయణగుట్టలో అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మహిళలు

సిటీ సివిల్ కోర్టులో.. బార్ అసోసియేషన్ సభ్యులు

నివాళులర్పిస్తున్న ఆర్.దినేశ్ కుమార్ వర్మ తదితరులు

భవానీనగర్ పోలీస్‌స్టేషన్‌లో ఇఫ్తార్ విందు



ఇఫ్తార్ విందులో డాక్టర్ అజయ్‌కుమార్ తదితరులు


ఇఫ్తార్‌లో దక్షిణ మండలం డీసీపీ సాయి చైతన్య

గౌలిపురా: రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని భవానీనగర్ పోలీస్‌స్టేషన్‌లో ఇన్‌స్పెక్టర్ మహ్మద్ అంజద్ అలీ ఆధ్వర్యంలో శుక్రవారం ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. ఈ ఇఫ్తార్ విందు కార్యక్రమానికి దక్షిణ మండలం డీసీపీ సాయి చైతన్య, మీర్‌చౌక్ ఏసీపీ దామోదర్ రెడ్డిలు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ మహ్మద్ అంజద్ అలీకి డీసీపీ సాయి చైతన్య ఖర్జూరం తినిపించి ఉపవాస దీక్షను విరమింపజేశారు. రెయిన్‌బజార్ ఇన్‌స్పెక్టర్ రంజిత్ కుమార్‌గౌడ్, భవానీనగర్ అడిషనల్ ఇన్‌స్పెక్టర్ శేఖర్‌రెడ్డి, ఎస్సైలు రాఘవేందర్, దామోదర్, రాఘవేందర్‌రెడ్డి, సైదమ్మ పాల్గొన్నారు.

గోల్కొండ ఏరియా ఆస్పత్రిలో..

గోల్కొండ: రంజాన్ మాసంలో నగరమంతటా ఆధ్యాత్మిక వాతావరణం నెలకొని ఉంటుందని తెలంగాణ రాష్ట్ర వైద్య విధాన పరిషత్ కమిషనర్ డాక్టర్ అజయ కుమార్ అన్నారు. శుక్రవారం గోల్కొండ ఏరియా ఆస్పత్రిలో జరిగిన ఇఫ్తార్ విందులో ఆయన పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ.. కుతుబ్‌షాహీ రాజుల కాలం నుంచి కూడా తెలంగాణ ప్రజలు ఆదర్శంగా నిలుస్తూవస్తున్నారన్నారు. ట్రాఫిక్ ఏసీపీ కోటేశ్వర్‌రావు, గోల్కొండ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు, గోల్కొండ ఏరియా ఆస్పత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ మజహర్ ఉలా పాల్గొన్నారు.

హెచ్‌సీయూలో క్లీనప్ డ్రైవ్

రాయదుర్గం: సొంత క్యాంపస్‌ను శుభ్రం చేసుకోవాలని హెచ్‌సీయూ ప్రో వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ ఆర్ఎస్ సర్రాజు హెచ్‌సీయూ విద్యార్థులకు సూచించారు. గచ్చిబౌలిలోని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీలో ఎన్ఎస్ఎస్ సెల్ ఆధ్వర్యంలో పార్కు క్లీనప్ డ్రైవ్ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో క్లీనప్‌డ్రైవ్‌లో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ విద్యార్థులు క్యాంపస్ పరిసరాలలో మార్పులు తీసుకొచ్చే బాధ్యతను తీసుకోవాలన్నారు. విద్యార్థులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పార్కులో వ్యర్థాలు, చెత్తాచెదారంను తొలగించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు బీంసింగ్, రాణీరత్నప్రభ, అరుణ, స్టూడెంట్ కోఆర్డినేటర్లు సాయి, అనురాగ్, ఉద్యోగులు పాల్గొన్నారు.



'రంజాన్ నెలలో చివరి పది రోజులు ఎంతో ముఖ్యం'

శాలిబండ: రంజాన్ నెలను పవిత్రమైన నెలగా ముస్లింలు భావిస్తారని.. ఈ నెలలో చివరి పది రోజులు ఎంతో ముఖ్యమైనవని.. ఈ రాత్రుల్లో ప్రతి ముస్లిం ఖురాన్ చదవాలని యాకుత్‌పురా ఎమ్మెల్యే సయ్యద్ అహ్మద్ పాషా ఖాద్రీ అన్నారు. రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని మక్కా మసీదులో నాలుగో శుక్రవారం మజ్లిస్ పార్టీ (ఎంఐఎం) ఆధ్వర్యంలో జల్సా-ఇ-యౌముల్ ఖురాన్ సభను నిర్వహించారు. ఈ సభకు ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. రంజాన్ నెలలో బీద ప్రజలకు ధనవంతులు జకాత్ చేయాలన్నారు. ప్రతి ముస్లిం తనవంతు ఎంతైతే అంతా జకాత్, ఫిత్రా తప్పకుండా తీయాలన్నారు.


మాట్లాడుతున్న ఎమ్మెల్యే సయ్యద్ అహ్మద్ పాషా ఖాద్రీ